ప్రజాశక్తి

Vol. 2, no. 86

(Apr. 1, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 86

(Apr. 1, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 1-4-47 మంగళవారం [సంచిక 86

[illegible]లో 20 మంది అరెస్టు

మద్రాసు, మార్చి 31

[illegible]లో నేడు జరుగుతూన్న ఒకరోజు సమ్మె [illegible] సమ్మె) సందర్భంలో పోలీసులు [illegible] అరెస్టు చేశారు. రహదార్ని నడ్డగించారని [illegible]రం మోపారు. [illegible] ప్రాంతంలో [illegible] మిల్లు వున్న ప్రాంతం) పోలీసులు కూడా చేశారు.

అమర్చిన మోటార్లలో సాయుధ పోలీసులు [illegible]గుతున్నారు.

రాష్ట్రంలో కార్మిక పరిస్థితిపై

కామ్రేడ్ పిల్లలమర్రి నిరసన తీర్మానం త్రోసివేయబడింది

మద్రాసు, మార్చి 31

నేడు మద్రాసు అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు బకింగ్‌హాం మిల్లు సమ్మె, గుంటూరు కాలికట్లలో జరుగుతూన్న సమ్మెల చర్చించాలని నిరసన తీర్మానం తెచ్చారు. నిరసన తీర్మానం అనేది ఒకే ఒక విషయాన్ని చర్చించడానికి వుద్దేశించబడిందనే [illegible]ంతో స్పీకరు దానిని త్రోసిపుచ్చారు.

వైస్రాయి మంతనాలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులకు అధ్యక్షుని ఆహ్వానం

గాంధీజీ - వైస్రాయి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 31

[illegible] ఢిల్లీకి రావడంతో [illegible] జాతీయ నాయకులంతా [illegible] అవుతున్నవి [illegible] ఢిల్లీ నేడు చేరారు. [illegible]

ఏప్రిల్ 1, 2 తేదీలలో చర్చలు పెడతారు. అప్పుడే అంత్యనిర్ణయం తేలుతుంది.

ఇంతరూ కాంగ్రెస్ నాయకులు ప్రజా వాంఛకు విరుద్ధంగా చెరిపగం ప్రాతినిధ్యానికి రాజీపడ్డారు. ఇందుతో నరేంద్రమండలి [illegible]

[illegible] సభ్యులందరిని ఢిల్లీకి [illegible] పిలిచారు.

సోమవారమో, మంగళవారమో [illegible]. వైస్రాయితో ఎప్పుడు [illegible] జరుపుతారో ఇంకా నిర్ధారణ [illegible]

[illegible] ప్రవేశించింది. కాశ్మీర్ హైదరాబాదులలో రక్తాన్ని ధారపోసి ప్రజలు సంస్థానాధిపతుల నిరంకుశత్వం ప్రతిఘటిస్తున్నారు. ఇలాటి పరిస్థితుల్లో ఈ నిరంకుశ ప్రభువుల దుర్మార్గాలకు కాంగ్రెస్ నాయకులు అంగీకరిస్తూ [illegible]

సంస్థానాధిపతులను తమ చేతికీలుబొమ్మలుగా చేసుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు [illegible] ఈ బ్రిటిష్ కుట్రలకు లొంగిపోవడం అంటే దేశ దాస్యాన్ని చిరస్థాయి చేయడమవుతుంది.

ప్రభుత్వ సభ్యులతో సంప్రతింపులు

[illegible]యి యిప్పటికే తాత్కాలికప్రభుత్వ [illegible] ఇష్టాగోష్ఠి సంభాషణలు సాగిం[illegible] డాక్టర్ అంబేద్కర్, భోపాలునవాబు, సి. పి. రామస్వామి అయ్యర్లతో [illegible] సంప్రతించాడు.

[illegible] వివిధ వ్యక్తులను, దేశ [illegible] తెలుసుకోవడమేగాక, వైస్రాయి [illegible]లో కూడ వీరితో సలహాలను [illegible]న్నట్లు కూడ తెలుస్తున్నది. తన [illegible]యాన్ని మాత్రం వైస్రాయి ఇప్పటికి [illegible] లేదు.

సంప్రతింపులతోపాటు రాష్ట్రగవర్నర్ల [illegible] వైస్రాయి జరుపుతున్నాడు. [illegible] రెండు [illegible]ల్లో బ్రిటిష్ వైస్రాయి [illegible] బయటపడవచ్చునని అభిజ్ఞ [illegible] తెలుస్తున్నది.

బ్రిటిష్ పత్రికల ఊహాగానం

ప్రజలను మభ్యపెట్టేధోరణి

లండన్, మార్చి 30

భారత కాంగ్రెస్ నాయకులు, బ్రిటిష్ ప్రధాని అట్లీకొక ప్రతిపాదన చేశారని 'డెయిలీ హెరాల్డ్' [illegible] అనే పత్రికవ్రాసినకథకు ఇక్కడి అధికారులేమీ ప్రాముఖ్యాన్నివ్వడంలేదు. భారత దేశంలో తన నాయకత్వంక్రింద స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే భారత దేశాన్నిసామ్రాజ్యంలో వుంచేందుకు, ముస్లింలతో సమాధానం కుదుర్చుకునేందుకు తాను సిద్ధంగావున్నానని నెహ్రూ వ్రాసినట్లు '[illegible]' వ్రాసింది. ఆ ప్రతిపాదను బ్రిటిష్ మంత్రివర్గం ఆలోచిస్తున్నదని దీనిని వైస్రాయికివంపారని కూడ ఆ పత్రికవ్రాసింది.

ఈ వార్తను లండన్ అధికార వర్గాలు బౌననడంలేదు. ఇలాంటి వార్తను ఎప్పుడూ భారతదేశ వార్తలనే ప్రకటించి ఎరగని పత్రిక ప్రకటించడం అసాధారణంగా కనిపిస్తున్నది. 'ఇలాంటివేవో' [illegible] చెప్పడం కూడ చాల పత్రికలకు మామూలే. ఇలాగ భారతదేశ ప్రజలకు ఏదోఆశను [illegible]

[illegible]పం అది [illegible]లైనా ఈ [illegible] కాంగ్రెస్ [illegible] తెలుసు. [illegible]మని అధర [illegible] అధికారము [illegible]న్నమాటా [illegible]

[illegible]ట్లు కథలు [illegible]స్తున్నట్టుగా [illegible] సమస్య [illegible] బ్రిటిష్ [illegible] అలా చేసి [illegible]చ్చగొట్టడం [illegible] భారతదేశాన్ని [illegible]

[illegible]ంటిష ప్రభువుల దురాలోచనలు

[illegible]న మంత్రుల సమావేశం

[illegible], మార్చి 30

[illegible]ంద్రమండలికి చెందిన మంత్రుల ఉప [illegible] ఒరోజు సమావేశమైంది. రాజకీయ [illegible] ఆలోచించింది [illegible] ప్రకటన [illegible] సంస్థానాధిపతులు ఏ విధంగా [illegible]

బ్రిటిష్ కుట్రలకు నిదర్శనాలు

కొండజాతుల సభ నిర్ణయం

పెషావర్, మార్చి 30

[illegible]నుంచి సరిహద్దురాష్ట్రంలో బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి నష్టదాయకమైన విధానాన్ని అవలంబిస్తున్నది. అక్కడి బ్రిటిష్ ఏజంట్లు లంచాలతో కొందరు కొండ జాతి నాయకులను లోబరుచుకొని నాటక మాడిస్తున్నారు. నెహ్రూ, గఫార్‌ఖాన్‌లు సరిహద్దుకు వెళ్ళినప్పుడు సామాన్యప్రజల సంబంధంలేని కొందరు అనుచితులైన కొండ జాతివారిచేత అల్లరి చేయించారు.

[illegible]

[illegible]

ఇప్పటిని చూస్తే బ్రిటన్ ఎలా భారత స్వతంత్ర విచ్ఛిన్నానికి కుట్రలు పన్ను తున్నదో బోధపడుతుంది. కొత్త వైస్రాయి అనుసరించబోయ్యేది కూడా ఇదే విధానము.

అస్సాంలో లీగ్‌సత్యాగ్రహం

అన్ని జిల్లాల్లో ఆరంభించే నిర్ణయం

లీగు నాయకుల - అస్సాం ప్రధాని ప్రకటనలు

షిల్లాంగు, మార్చి 30

అస్సాంలో అన్నిజిల్లాలలో సత్యాగ్రహం ప్రారంభించడానికి అస్సాంరాష్ట్ర ముస్లింలీగు నిన్న జరిగిన కార్యవర్గసమావేశంలో నిర్ణ యము [illegible]

అధికారికముస్లింలీగు కార్యవర్గ సభ్యుడు [illegible], బెంగాలు లీగు [illegible] హాలిడిల్లా [illegible] సభకు హాజరయ్యారు.

లీగునాయకుల ప్రసంగాలు

[illegible]

హాలిడిల్లా [illegible] అస్సాం [illegible]

బెంగాలు లీగుకార్యదర్శి ప్రకటన

బెంగాల్‌లీగుకార్యదర్శి హాలిడిల్లా యిలా ప్రకటించారు.

"[illegible] దా న్ని [illegible] వినియుంచకుండా [illegible]

ఇంకా హబిబుల్లా ఇలా అన్నారు:

"అస్సాం ప్రభుత్వం 'భూమిమీంది రైతులను తొలగించే విధానం' వలన ఏర్పడిన పరిస్థితులు ఇంకా నేను పూర్తిగా తెలుసుకో లేదు. కాని ప్రభుత్వం అనుసరించే విధానం [illegible]

[illegible] ప్రతిఘ[illegible] అందోళన నడుతున్నారని నామ్మకంగా తెలుస్తోంది. మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్, అబ్దుల్ రహిమాన్ మొదలగు ముఖ్య లీగు నాయకులు, [illegible] మీద ఈ రోజున జైళ్ళలో ఉన్నారు. నిరాయుధులైనవ్యవసాయదారులు, [illegible] ముఖ్యమంత్రిని ఎదుర్కొన్నారనే ప్రభుత్వ ఆరోపణను ఎవ్వరూ నమ్మరు.

ఇది మతపోరాటంకాదు

"బెంగాలు రాష్ట్ర ముస్లింలీగు తరపున, [illegible] అస్సాం [illegible] సహజమైన పోరాటంకాదని రూఢిగా తెలియజేస్తున్నాము. పరిస్థితులు విషమించకముందే తన విధానాన్ని మార్చు కోవలసినదని అస్సాం ప్రధాని బార్డోలాయ్‌ను వినయపూర్వకంగా కోరుతున్నాము. ప్రజలు శాంతంగా ఉండాలి."

సత్యాగ్రహం అల్లరులకు దారితీస్తుంది

అస్సాం ప్రధాని ప్రకటన

షిల్లాంగు, మార్చి 28

కల్లోల ప్రాంతాలలో పంచారంచేసి తిరిగి వచ్చిన అస్సాంప్రధాని గోపినాథ్ బార్డోలాయ్ పత్రికా ప్రతినిధులతో యిలా చెప్పారు.

"అస్సాం ప్రభుత్వం [illegible] బెదరింపులకు లొంగదు. అస్సాంమీద [illegible] యూతంగా [illegible] ముస్లింలీగు [illegible] చేయడం [illegible] జరిగిన [illegible] అంతటా [illegible] అస్సాం [illegible] తీస్తుందనే వార్త చాల ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుంది. అనేకచోట్ల [illegible] యిప్పటికే అనేక ప్రభుత్వపు వచ్చికభూములను అక్రమముగా ఆక్రమించుకొంటున్నారు. గోవిందపూర్ రిజర్వులో పోలీసులు ఆత్మరక్షణకై సాయుధులైన సమూహంపై తుపాకులు కాల్చవలసి వచ్చింది.

మంకచార్‌లో పాకిస్తాన్ కోట నిర్మించారు

"మంకచార్ అనేచోట 'తూర్పు పాకిస్తాన్' కోటను స్థాపించి రాష్ట్రంలో దౌర్జన్యంగా అల్లకల్లోలం తీసుకొనిరావడానికి, సత్యాగ్రహం ప్రారంభించడానికి అనేకమంది ముస్లిం యువకులకు తరిబీతునిస్తున్నారు. మార్చి 10 వ తేదీన 'మంకచార్'లో 30, 40 మంది కత్తులతో, బల్లాలతో అల్లరి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో గుమిగూడారు. పోలీసుల, మిలిటరీ సైనికుల ఓపికవలనే పరిస్థితులు విషమించకుండా కాపాడగలిగాము.

"ఈమధ్యనే అస్సాంముస్లింలీగు నాయకుడు మహమ్మద్ సాదుల్లాతో పరిస్థితులను చక్కబరచడానికి కొన్ని పాయింట్లపై [illegible] వరటానికి సంప్రదింపులు జరపాం. [illegible] ఈ సత్యాగ్రహ బెదిరింపుచేసే అక్రమ చర్యలు కట్టిపెట్టేవరకూ శాంతికాపాడడానికి ప్రభుత్వం తన ప్రమత్త చంధానే కొనసాగించవలసి వస్తుంది."

అస్సాంలో జరిగే యీ సంఘటనలు ఎవ్వరికిష్టం[illegible] గాంధీజీ [illegible]

మద్రాసులో సర్వవ్యాప్తసమ్మె

ట్రాంలు, బస్సులు పూర్తిగ నిలిచిపోయాయి

మద్రాసు, 31

బకింగ్‌హాం కర్నాటిక్ మిల్లు కార్మికుల సమ్మెకు సానుభూతిగా మద్రాస్ కార్మిక వర్గం బరపడలచిన ఒకరోజు సమ్మె నేడు విజయవంతంగా జరుగుతూంది. ట్రాంవే, బస్సు, టాక్సీ సర్వీసులు పూర్తిగా నిలిచి పోయినాయి.

యం. యస్. యం. రైల్వేవర్క్‌షాపులో 6 వేలమంది సమ్మెచేశారు. మునిసిపల్ కార్మికులు, కొన్ని ఇంజనీరింగు సంస్థల కార్మికులు, కూడా సమ్మెలో పాల్గొంటున్నారు.

పోలీసులు, సాయుధ పోలీసులు నగరం అంతా, అన్ని మొగలలోను నిలబడివున్నారు.

ఈ సమ్మె మార్చి 20 వ జరపడానికి మొదట నిర్ణయించబడింది. కాని, మద్రాస్ ప్రధాని, కార్మికమంత్రి కోరికమీద అనాటికి నిలపేరు. ఆ సమ్మె నేడు జరుగుతూంది.

[illegible]

వుంచాలని బ్రిటన్ శాయశక్తులా చూస్తున్నది. తర్వాత బ్రిటిష్ పెట్టుబడితో భారతదేశానికి పురక్రాడు తగిలించాలని వారు చూస్తున్నారు. ఈ పీపుల్ పత్రిక వార్తలో తన ప్రతిపాదనకు అంగీకరిస్తే భారతదేశాన్ని సామ్రాజ్యంలో వుంచేందుకు నెహ్రూ అన్నాడన్న మాటకూడా వుంది. ఇలాంటి దృష్టిగి భారత ప్రజ ఎన్నటికీ అంగీకరించను.

బీహార్ పోలీసుసమ్మె

రామానందతివారీ ప్రకటన

పాట్నా, మార్చి 30

అధికారులకు పట్టుబడి పోయేముందు బీహార్ పోలీసునాయకుడు రామానందతివారీ ఈ దిగువ ప్రకటన చేశారు.

"నేను గాంధీజీతో మాట్లాడినాక దొరికిపోవడానికి నిర్ణయించుకొన్నాను. పోలీసుల సమ్మె నెగ్గడానికి అదొక్కటేమార్గం. పోలీసులు సమ్మెమాని పనులలోచేరండి. మన కోరికలనుపూర్తి గాంధీజీ ప్రయత్నించాలని కోరుతున్నాను."

గయా మొదలగుచోట్ల సమ్మెదారులు పనులలో వచ్చి చేరుతున్నారు. అధికార్లు చాలమందిని అరెస్టుచేస్తూన్నట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు చెప్పారు.

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 1 : మంగళవారం

ధాన్యం ధరలు

రైతులకు అన్యాయం

ఈ సంవత్సరం ఆహార పరిస్థితి విషమించే సూచనలు కన్పించుచున్నాయి. రేషన్ డిపోలలో అనేకచోట్ల తగినంత సరుకు వుండడంలేదనీ, కొన్ని ప్రాంతాలలో ప్రజలకు రేషన్ సరఫరా జరగడంలేదనీకూడ రిపోర్టులు వస్తున్నాయి. దీనికి కారణం ఏమిటి?

గత యేడాది ఉత్పత్తిదారులైన రైతులనుండి ఎక్కువభాగం మధ్యవర్తుల చేతు...

కొత్తొక వింత - పాతొక రోత!

కొత్త వైస్రాయిపై పత్రికల భ్రమలు

కొత్తవైస్రాయి వచ్చినప్పుడల్లా వారినుగుణించి పొగడవాయించుతూండటం సామ్రాజ్యవాదుల వార్తా సంస్థ రాయిటర్‌కు ఒక విధి. కొత్తవారు ఇండియా మంత్రిపదవికి వచ్చినప్పుడల్లాకూడ ఆయనకు భారతదేశం యెడల వున్న పరిజ్ఞానాన్ని, సానుభూతిని గురించి కీర్తించడంకూడ వరిపాటి.

ఆ వార్తలనే హోమియో మాత్రలవలె తియ్యగా మ్రింగుతూ, మన దేశంలోని మితవాద పత్రికలుకూడ ప్రచారం చేయడం అలవాటైపోయింది. ఒక్లండు ప్రభువు ఇండియామంత్రి అయినప్పుడు ఆయన మహా వేదాంతి అనీ, భారతదేశమంటే అభిమానమనీ, ఏదో ఒరగబెడతాడనీ రాయిటర్ ప్రచారంచేసింది...

సమస్య పరిష్కారంకాలేదు. బ్రిటిష సామ్రాజ్యవాదులు భారతదేశాన్నుంచి మూటా-ముల్లెకట్టి తరలిపోతేగాని భారత సమస్య పరిష్కారంకాదు. 'కుండలోకూడు కుండలోనే వుండాలి; బిడ్డ దుడుముక్కలాగ వుండాలంటే' ఎలా సాధ్యమవుతుంది?

వేవెలు ప్రభువు బ్రిటిష సామ్రాజ్యాన్ని రక్షించడానికి వచ్చాడుగాని, తిలోదకాలు యివ్వడానికి రాలేదు. తన రాజనీతిజ్ఞతను ఉపయోగించి హిందూ - ముస్లిం కలహాలను రెచ్చగొట్టాడు. భారత ప్రజలంతా వరుం విగించి బ్రిటిష్‌వాళ్ళను సాగనంపడానికి సన్నాహమవుతూంటే అన్నదమ్ముల మధ్య కలహాలు పెంచి...

ఆంధ్రపత్రిక సంతోషం

ఆశోతుల వైస్రాయి

వేవెలు ప్రభువు

కొత్త వైస్రాయి

పాతొకరోత

కొత్తొక వింత

ఆశాభంగం తప్పదు

"జన్మభూమి" తబ్బిబ్బుమాటలు

ఉబ్బిపోయిన గాధ

... "కొత్తొక వింత - పాతొక రోత" అని గ్రహించరు

ఉపాధ్యాయుల కనీసకోర్కెలు సమ్మెలద్వారా సాధించాలి

బందరు ఉపాధ్యాయుల నిర్ణయం

బందరు, మార్చి 27

బందరు హిందూ కాలేజీ, హైస్కూలు, బ్రాంచి స్కూళ్ళ ఉపాధ్యాయులు తమ కోర్కెలు నెరవేరేవరకు సోమవారంనుండి సమ్మె చేయడానికి నిర్ణయించుకున్నారు.

1945, 46 సంవత్సరం అధికధరల అలవెన్సు మేనేజిమెంటు సరిగా యివ్వలేదనీ, 1946, 47 సంవత్సరానికి ప్రభుత్వం నిర్ణయించిన అధికధరల అలవెన్సు ప్రకారం యివ్వాలనీ, ప్రభుత్వంప్రకటించిన రివైజుడు స్కేళ్ళు జనవరినుండి అమలు జరపాలనీ, ప్రస్తుతమున్న ఉపాధ్యాయుల ఉద్యోగాలు స్థిరం చేయడం మొదలగు కోర్కెలను నెరవేర్చవలసిందనీ లేనిచో సమ్మె చేస్తామనీ, ఇదివరలో మేనేజింగు కమిటీకి నోటీసు అందజేశారు.

ఉపాధ్యాయులు తాము పందుచేత సమ్మెను మానుకోవలసి వచ్చిందో వివరాలు విద్యాశాఖ మంత్రి, డి. ఇ. ఓ. మొదలగువారికి తెలియచేశారు.

... నందుకు వారిని అభినందిస్తూ, హైస్కూల్ యూనియన్ టీచర్సుగిల్డుమే పోరాటము ప్రారంభించినా సహకరించమని స్పష్టపరిచారు.

మధురలో సమ్మె సన్నాహం

మధుర, మార్చి 28

మధుర టీచర్సు అత్యవసర సమావేశంలో ఉపాధ్యాయులు కనీసపు కోర్కెలను నెరవేర్చుకునేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయనీ...

ప్రభుత్వానికి ఆంధ్రా టీచర్ల మెమోరాండం

మద్రాసు, మార్చి 28

ఆంధ్రాటీచర్సు ఫెడరేషను కార్యవర్గ సభ్యులు శ్రీ పి. జోగయ్యగారు మద్రాసు ప్రధాని ఓ. పి. రామస్వామి రెడ్డియార్ గారిని, మంత్రులు సుబ్బరాయన్, గోపాలరెడ్డి గార్లను కలుసుకొని ఉపాధ్యాయుల కనీసకోర్కెలను తెలుపుతూ మెమోరాండం సమర్పించారు.

ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ళు పెంచవలయుననీ, ప్రత్యేక మేనేజిమెంట్లకు గ్రాంట్లు పెంచి వారు ప్రభుత్వపు స్కేళ్ళు అమలులో పెట్టేలా చూడాలనీ... మొత్తంమీద ఉపాధ్యాయుల కనీసకోర్కెలను నెరవేర్చడానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని ఆ మెమోరాండంలో ఉదహరించారు.

బెజవాడ తాలూకా మహాజీ నెహ్రూపై సభ

చిలకలూరిపేట కార్మికపేటపై 4 లారీలతో రిజర్వుపోలీసులదాడి

చిలకలూరిపేట మార్చి 30

పొగాకుకార్మికుల సమ్మెను భగ్నపరచడానికి పోలీసు అధికారులు 144 వ సెక్షన్ జారీచేసినా, కార్మికుల పట్టుదల ఏమాత్రం సడలలేదు. రిజర్వు పోలీసులు చుట్టుప్రక్కలనున్న గ్రామాలకుపోయి భీభత్సంతో కార్మికులను పనికి తీసుకొనివచ్చుటకు ప్రయత్నించుచున్నారు...

... లను అరెస్టుచేసి లారీలో ఎక్కించారు. ఇంతలో పల్లెలోనున్న కార్మికులంతా ముఖ్యంగా స్త్రీ కార్మికులు పల్లెకునలువైపులా గోడమాదిరిగా నిలబడి, పోలీసులను పల్లెలోపలికి రానీయలేదన్నారు...

... యున్న కార్మిక వీరయ్యను ఇంకా ముగ్గు...

కాంగ్రెసు ఆధ్వర్యాన కార్మిక సమ్మె

వెల్లూరు, మార్చి 25

వెల్లూరు సింగాణి కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి పులిం రాధాకృష్ణమూర్తిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఫిబ్రవరి నెల 10 వ తేదీనుండి వెల్లూరు సింగాణిఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు కార్మిక కాంగ్రెసు ఆధ్వర్యముక్రింద సమ్మె సాగించినారు. జిల్లా కాంగ్రెసు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ, కార్మికసంఘముల సహాయముతో యీసమ్మె సాగింది. గవర్నమెంటు వారు జిల్లాజడ్జిగారిని మధ్యవర్తిగా వేసినారు. మధ్యవర్తిగారి తీర్పులో ముఖ్యాంశములు యీక్రింద పేర్కొనబడినవి.

1. ప్రతిసంవత్సరమునకు దినజీతగాండ్లకు 15 రోజుల సెలవు...

4. ఫ్యాక్టరీ మూసివేయబడిన రెండు వారములకు పూర్తిజీతం యివ్వాలి.

5. దినకూలీలకు సరాసరి ప్రస్తుత కూలీ మీద 25% ఎక్కువ చేయవలెను.

6. సింగాణి కార్మిక కాంగ్రెసు కార్యకర్తలుగావుండి పనిలోనుండి తొలగింపబడిన వారల విషయం 28.3.47 తేదీన తీర్మానించబడును.

లంబాడీలలో నూతన చైతన్యం

తుక్కవట్టణం, మార్చి 21

లంబాడీ మహాజనసభ పెనుగొండ పట్టణంలో శ్రీపుజారి చాంప్లానాయక్‌గారి అధ్యక్షతను జరిగింది.

ఇతరజిల్లాలనుండి ముఖ్యంగా మైసూరు స్టేటు, బళ్ళారి, చిత్తూరు ప్రాంతాల నాయకులనేకులు యీ సమావేశానికి ముందుగానే వచ్చి సమావేశం జయప్రదంగా సాగింపడానికి తోడ్పడ్డారు. 40, 50 మైళ్ళదూరం నుండికూడా అనేకులు నడిచివచ్చి సభలో పాల్గొన్నారు.

12 గురు నాయకులతో కూడిన ఒక కమిటీ లంబాడీల స్థితిగతులను విచారించి మహాసభలో చర్చించవలసిన తీర్మానాలు...

... పగలు, మొదలైనవి వదలివేయాలనీ, వివాహాలు పూర్వపు పద్ధతినిగాక నూతనపద్ధతిలో యేర్పాటు చేయాలనే మొదలగు సాంఘిక తీర్మానాలు చేయబడ్డాయి.

రెండువేల లంబాడీ స్త్రీ పురుషులు పెనుగొండ బజార్లలో ఆకర్షణీయమైన ప్రదర్శనం జరిపేరు. తరువాత జరిగిన బహిరంగసభకు మూడువేల ప్రజలు హాజరయ్యారు. పలువురు పట్టణ, జిల్లా ప్రముఖులు కూడా సమావేశానికి వచ్చారు.

చాంప్లానాయక్ మాట్లాడుతూ, లంబాడీలు ఆర్థికంగా, సాంఘికంగా చాలా వెనుకబడివున్నారనీ, ఇందుకు కారణం మూడువందల సంవత్సరాలుగా భారతదేశాన్ని ఆక్రమించుకొని దోచుకొంటున్న బ్రిటిష్‌ప్రభుత్వమేననీ, లంబాడీలు తమ స్థితిని బాగుచేసుకోడానికి సంఘాలలో చేరి బలము సంపాయించాలని వివరించారు.

"సహకారము" ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ సంచికలు రజతోత్సవ సంచికగా వస్తుంది

గుంటూరు, మార్చి 28

"సహకారము" పత్రికా సంపాదకులు వాసిరెడ్డి గోపాలకృష్ణయ్యగారిలా వ్రాస్తున్నారు

ఆంధ్రదేశ కో-ఆపరేటివ్ యూనియన్ స్వంతప్రెస్ లేదు. అచ్చువేస్తున్నరాజమండ్రి ముద్రణాలయం ప్రెస్ లాకౌటు చేశారు. అందుచే ఫిబ్రవరి, మార్చి, సంచికలు ప్రకటించలేక...

గుంటూరుజిల్లాలో ధాన్యంకొనుగోలు మిల్లుదార్లకే తిరిగి యిచ్చారు

ఇది తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనట

మద్రాసు, మార్చి 28

గుంటూరుజిల్లాలో మార్చి నెలలో ఎగుమతి నిమిత్తం జిల్లాలోనే తరుగుప్రాంతాల సప్లయి నిమిత్తం ఇంకా సేకరించకుండా ఉండిపోయిన ధాన్యం ఎప్రిల్ నెలలో సివిల్ సప్లయి కమీషనర్ నిర్ణయించే కోటాలబాపతు ధాన్యం కొనే పని తిరిగి మిల్లు యజమానులకే అప్పగిస్తూ మద్రాసు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

... గింజలు, (2) ధాన్యరూపంగా చెల్లించవలసిన శిస్తులు, అప్పులు, వడ్డీలు, భూస్వామి తన రైతులకు వ్యవసాయ ఖర్చుకోసం ధాన్యరూపంలో యిచ్చే అప్పులు, (4) విత్తనాలు, కూలీలకిచ్చే ధాన్యం, (5) ఆచారంగా గ్రామంలో యితర వృత్తులవారికిచ్చే ధాన్యం కలెక్టరు మినహాయిస్తారు. ఒకసారి నిర్ణయించబడిన మొత్తం తిరిగి సవరించవచ్చు.

... ఇప్పుడు తాత్కాలికంగా ధాన్యం కొనుగోలు మిల్లుదారులకే వప్పగించబడింది. ధాన్యం, బియ్యం ధరలు మధ్య వర్తకులకు విపరీతలాభాలు వుండే విధంగా నిర్ణయింపబడ్డాయనికూడ రైతుసంఘాలు ఆందోళన చేస్తున్నాయి.

సరిగా నడపకపోతే కొత్త సంఘాల రద్దు

కౌన్సిలులో ఆర్థికమంత్రి ప్రకటన

మద్రాసు, మార్చి 29

... చర్చలకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు చెప్పారు. ఈ సంఘాలకు ధాన్యసేకరణ కొరకు మద్రాసు రాష్ట్ర సహకార బ్యాంకు డబ్బు పెట్టుబడి పెడుతుందనీ, బాగాపనిచేస్తే సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కూడ మంత్రిగారు అన్నారు.

ధాన్యసేకరణ

ప్రభుత్వాధికారాలు

మద్రాసు, మార్చి 27

వడ్లు, బియ్యం, జొన్నలు, చోళ్ళు, రాగులు, కొర్రలు, సామలు, వరిగలు పీటిలో మిగులుధాన్యాన్ని 1356–57 ఫసలీలలో జిల్లా కలెక్టరుకుగాని, అతనిచే నియమింపబడిన వారికిగాని తప్ప యితరులెవరికీ అమ్మరాదని నేటి గెజట్‌లో మద్రాసుప్రభుత్వం ఉత్తరువుచేసింది

ఈ ఉత్తరువు ప్రకారం భూస్వామి, రైతు, కౌలుదారు ఎవరైనా 1356–57 ఫసలీలలో కలెక్టరు నిర్ణయించిన ప్రకారం తమ...

(1) ఆహారం కొరకు ఉంచుకోవలసిన గింజలు...

బట్టల సబ్‌కమిటీకి సభ్యుల ఎన్నిక

కాంగ్రెసుపార్టీ వాగ్దానభంగం

బెజవాడ, మార్చి 29

బెజవాడపట్టణంలో బట్టలపంపకం అజమాయిషీచేసే సబ్‌కమిటీకి యిద్దరు సభ్యులను ఎన్నుకొనడానికిగాను పట్టణరేషనింగు అడ్వయిజరీ కమిటీవారు నిన్న సాయంత్రం...

మైసూర్ సత్యాగ్రహం

సంస్థాన కాంగ్రెస్ తీర్మానం

బెంగుళూరు, మార్చి 30

మైసూర్ స్టేటు కాంగ్రెసు కార్యవర్గం మే 1 వ తేదీనుండి సత్యాగ్రహం ప్రారంభించాలని చేసిన తీర్మానాన్ని నేడు శ్రీ కె. టి. భాష్యంగారు మైసూరు స్టేటు కాంగ్రెసు సమావేశంలో ప్రతిపాదించగా... ఆమోదించబడింది.

సత్యాగ్రహం రద్దుచేసే ప్రారంభించాలని కొంతమంది సభ్యులు సవరణలు తీసుకొనిరాగా, సమావేశంలో ... జరిగింది. శ్రీ కె. టి. భాష్యం చర్చకు సమాధానం చెపుతూ, ప్రభుత్వం ... మైన బాధలు చెప్పటానికి, ప్రజలు ...

మాస్టరు విసర్జకు బ్రహ్మయ్యగారి అండ

సహకార సంఘాన్ని ధ్వంసంచేసే కుట్ర

మంటపాం, మార్చి 27

1943 లో మంటపాలె రేనేత సహకార సంఘం స్థాపించబడింది ...

కోడూరు, చల్లపల్లి ఎస్టేట్‌లలో పోలీసులదాడి

అరాజకాన్ని కాంగ్రెసు మంత్రులు అరికట్టాలి

చల్లపల్లి, మార్చి 30

దివితాలూ రైతుసంఘ కార్యదర్శి ౠ. కుటుంబరావుగారిలా వ్రాస్తున్నారు:

దివితాలూకా కోడూరు ప్రాంతములో వర్షమువల్ల పంటలుపూర్తిగా దెబ్బతిన్నవి. మొత్తముమీద అర్ధపంటలు మాత్రమే పండింది. పండినదాన్యం యింతవరకు యెవరూ కొనటలేదు. ప్రభుత్వం సొసైటీలు తప్ప యితరులు కొనరాదని నిషేధించుటవలన యింతవరకు రైతులు ధాన్యం అమ్మలేకపోయారు. ప్రభుత్వం యీ ప్రాంతంలో యింతవరకు సొసైటీలు ఆర్గనైజు చేయలేదు. ఈ పరిస్థితులలో రైతులు వరవరి పంపూలలో అప్పులుచేసి ఆతరవిధాల యిబ్బందిపడి జనవరి ఫిబ్రవరి మాసముల శిస్తీలు కట్టి దాన్యం విడుదల జరిగేవరకు కనీసం 15 రోజులైనా మార్చి శిస్తీలు వాయిదావేయమని కోరుతూ మద్రాస్ ప్రభుత్వానికి పిటీషనులు పెట్టుకొన్నారు. డిప్యూటీ కలెక్టరుకు తాలూకా రైతుసంఘం తరఫున మెమోరాండం అందజేశారు. కాని రైతులకోర్కెను ఆలకించినవారు లేరు. వారం రోజుల క్రితము తహసీల్దారు కోడూరు వచ్చినపుడు రైతులు దాయదారంవెళ్ళి తమ కష్టములు చెప్పుకొని, తాము శిస్తులు కట్టుటకు సిద్ధమేనని 15 రోజులు గడువివ్వించమని చెప్పుకొన్నారు. కాని తహశీల్దార్ రైతులను అశ్రీజప్తులు చేస్తానని బెదిరించి వెళ్ళారు.

ఈనెల 28 వ తేదీన బందరు డెప్యూటీ కలెక్టరు, డి. వై. యస్. పి. 38 మంది రిజర్వుపోలీసులతో అర్ధరాత్రివేళ కోడూరు, దిందిమెరక,స్వతంత్రపురం నరసింహాపురం, హరిపురం, ఉల్లిపాలెం గ్రామాలపై దాడి సాగించారు. 28 మందిని అరెస్టుచేశారు. ఈ దాడులు ఎందుకు జరిగినవో, సోదాలు ఎందుకొరకు జరుగుతున్నదో, ఎవరితోను చెప్పకుండా, కనబడినవారినెల్లా అరెస్టు చేయడం సాగించారు.

ఈ విధంగా ప్రజాప్రభుత్వంలో ప్రజలు తమ కష్టసుఖాలను గురించి, తమ దాధలను గురించి చెప్పుకుంటేనే నేరమయింది. ఒకవైపున ధాన్యపు ధరలు వ్యాపారస్తులకను కూలముగా నిర్ణయించి ఉత్పత్తిదారుల, కొనుగోలు దారుల పొట్టగొట్టుటకు పూనుకొని, ప్రభుత్వం ధాన్యంధరలపై ఆందోళన చెందు రైతులను యీవిధంగా రాత్రుల దాడులలో భయపెట్టజూడుట ప్రజామంత్రులు తగనిపనిపనిగాదు. ఇది ఎన్నో ఆశలతో కాంగ్రెస్ మంత్రివర్గం కొరకు ఎదురుచూసిన రైతులఆశలను అడియాసలు చేయుచున్నది. కావున రైతాంగమంతా రైతుల తరఫున నిలిచి ప్రభుత్వ దమననీతిని ఖండించి రైతులకు న్యాయము కలుగజేయువరకు ఆందోళన చేయుమని రైతులకు విజ్ఞప్తి గావించు చున్నాను.

రైతుసంఘ వర్కర్లంతా వెంటనే ప్రతి గ్రామాన మీటింగులు జరిపి కోడూరుపిర్కా రైతుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించాలని తీర్మానములు గావించి ప్రభుత్వానికి పంపించ కోర్తాను.

చేతులు విరిచికొట్టారు

పెదప్రోలు చెరువు తగాదాలో అరెస్టులు జరిగినప్పుడు జరిగిన సంగతి పాఠకులకు తెలుసు. ఆ సందర్భంలో పరుచూరి సీతారామయ్య (కమ్యూనిస్టు పెంటు) ఇంట్లో పోలీసులు సోదాచేశారు. జమీందారు మనుష్యులే అక్కడ కూడా పోలీసుల వెంటవుండి ఆ సోదా కార్యక్రమాన్ని చూస్తున్నారు. జమీందారీ కొత్తులయిన సబ్రామణ్యం శ్రీక్ష్మయ్య, సందడ నృష్ణయ్య పోలీసు అధికారుల వెంట వున్నారు.

శ్రీ రామారావుగారిని అరెస్టుచేసి, చేతులు విరిచికట్టి, జమీందారీ కొత్తులముందు పోలీసులు కొట్టారు. అరెస్టుచేసిన 18 మందిని చల్లపల్లి పోలీసుస్టేషన్‌లో 4 గురికి విరమింపబడిన గదిలో ఇరికించారు.

అర్ధరాత్రివేళ గ్రామాలపై దాడి

28 వ తేదీ రాత్రి రిజర్వు పోలీసులతో సబిన్‌స్పెక్టరు శివరామపురం, పా... గ్రామాలపై దాడిచేశారు. శివరామపురంలో దావ సుబ్బయ్యగారిని అరెస్టుచేశారు. సోదాదేవిలో కావూరి శివరామయ్యగారి ఇల్లు సోదా చేశారు. పాగోలులో 12 ఇళ్ళు సోదాచేశారు కాని ఎక్కడా అభ్యంతరకరమైన వేమీ దొరకలేదు. పోలీసులతోపాటు జమీందారీ ...మనుష్యులు కూడా వచ్చి ఇళ్ళల్లో జొరబడుతున్నారు.

29 న మధ్యాహ్నం మోపిదేవి ...తున్న కంఠంనేని గోపాలరావుగారిని ...సులు పెదప్రోలులో అరెస్టుచేశారు.

పోలీసుల అఘాయిత్యాలు

పెదప్రోలులో మకాంవేసిన ...పోలీసుల అఘాయిత్యాలు ఎక్కువ ...తున్నాయి. 30 వ తేదీన క్రొత్తపల్లి సుబ్బయ్యగారింటికి, జమీందారీ ...చెందిన మండవ వెంకటరత్నం వగైరా... వెంటబెట్టుకొని సబ్‌ఇన్‌స్పెక్టరువెళ్ళి... ఇంట్లో పుడపులేని అదనుచూచి ...నంతా చిందర వందరచేశారు. ఒకపొం... పెన్ కాజేశారు. ఇల్లు నానాగల్లంతుచేశారు. ఈ అరాజకాన్ని మంత్రివర్గం వెంటనే అరి కట్టాలని కోరుతున్నాం.

డిటెన్యూలకు తగిన సౌకర్యాలు కలిగించాలి

అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లలమర్రి

మద్రాస్, మార్చి 30

జైళ్ళకొరకై కె. మాధవమీనన్ ప్రవేశపెట్టిన గ్రాంట్లను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ పిల్లలమర్రి ఇల్లా చెప్పారు:

"రాజకీయ ఖైదీలను, డిటెన్యూలను సరిగ్గా చూడడంలేదు. రూల్సులో వున్న సౌకర్యాలు కూడా ఇవ్వడంలేదు. కామ్రేడ్ కె. అనంత నంబియార్ ఎమ్. ఎల్. ఏ. కు జైలులో ప్రభుత్వం తగుసౌకర్యాలు నివ్వాలి."

అల్లూరి సత్యనారాయణరాజుగారు డిటెన్యూలకు, రాజకీయ ఖైదీలకు తగు సౌకర్యాలు నివ్వాలని, వారి కుటుంబాలకు అలవెన్సులివ్వాలని చెప్పారు.

పన్నులు, భూమిహక్కులు, కౌలు సమస్యలపై శాసనం ఒక్కమారే తీసుకువస్తారట

నేడు మద్రాస్ అసెంబ్లీలో రెవెన్యూమంత్రి కళా వెంకట్రావుగారు ప్రవేశపెట్టిన "జిల్లాల పరిపాలనా నిర్వహణ"కు సంబంధించిన గ్రాంట్లమీద చర్చలు జరిగినప్పుడు వాటికి సమాధానం ఆయన ఇల్లాగ చెప్పారు:

"రాష్ట్రమంతటా రైతుల స్థితి ఏలావుందో తెలుసు. జమీందారీ, రైత్వారీ ప్రాంతాల రైతుల స్థితి బాగుపరచేటందుకై చేయగలదంతా చేస్తాం. పన్నుల విధానం, భూమి హక్కుల పద్ధతి, కౌలుదార్ల సమస్యలన్నీ కలిపి ఒకేసారి, ఒకే బిల్లుగా తీసుకొస్తాం. అనవసర కాలయాపన చెయ్యం. తీసుకోవలసిన పద్ధతియేదో నిర్ణయం అయిపోయినాక జమీందార్లు, మిరాశీదార్లు అంగీకరించవలసిందే... తయారవడం."

లీగు మంత్రివర్గం ఏర్పడాలి

లేదా కొత్తఎన్నికలు జరగాలి

పంజాబునుగూర్చి గజన్‌ఫరాలీ

మ్యారితిల్లి, మార్చి 28

పంజాబులో లీగు మంత్రివర్గాన్ని ఏర్పరచాలి లేదా కొత్త ఎన్నికలు జరపాలి అని లీగునాయకుడు గజన్‌ఫరాలీఖాన్ ఇలా ప్రకటించాడు.

"పంజాబులో ఇంకా 93 వ సెక్షన్ అమలు జరపడం సరికాదు అందులోనూ రేపు సంవత్సరం వెళ్ళిపోతామని బ్రిటన్ ప్రకటించిన తర్వాత ఇది ...సలే పోసగదు. ఇలా 93 ను సాగనివ్వడం గవర్నర్ రాజ్యాంగ బాధ్యతను వంచించడమే అవుతుంది.

"కొట్లాటలు జరుగుతున్నంత మాత్రాన మంత్రివర్గం ఏర్పడరాదంటే, అలాటి పరిస్థితి చాల రాష్ట్రాలలో వున్నది. పంజాబ్ గవర్నరు ముందుగా దాన్ని మంత్రివర్గం ఏర్పరచమని కోరాలి. ఎవరికీ మెజారిటీ లేదని గవర్నర్ భావిస్తే, శాసన సభను రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరపాలి.

"మైనారిటీలను చేర్చుకొంటామని లీగు నాయకుడు మందాత్‌ఖాన్ చెప్పాడు. మైనారిటీల సహాయ సహకారం చేస్తే అది లీగు తప్పుకాదు.

"మతకలహాలను ఎవరు కల్పించారో, ఏ దురుద్దేశంతో రెచ్చగొట్టారో నిష్పాక్షిక విచారణ జరపాలి. ఈ కొట్లాటను ఏ తెలివిగలవారైనా పరిపూర్తిగా ఖండిస్తారు. అందులో సందేహం ...."

ఎన్నికలిప్పుడు జరపరాదు

లీగుకు మెజారిటీలేదు

పంజాబు కాంగ్రెసు నాయకుని ప్రకటన

లాహోరు, మార్చి 30

పంజాబు కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుడు భీమసేన సచార్ గజన్‌ఫరాలీ ప్రకటనకు ఇలా సమాధాన మిచ్చారు.

"లీగుమంత్రివర్గం ఏర్పరచడమో, కొత్త ఎన్నికలు జరపడమో ఇప్పుడవసరంలేదు. లీగుకు మెజారిటీ ఉందన్న గజన్‌ఫరాలీ మాటలో అణుమాత్రం సత్యంలేదు. మైనారిటీలు లీగుతో సహకరించడంలేదని స్పష్టపరచారు. కేవలం ఒక మతానికి చెందిన మంత్రివర్గం పంజాబులో పనిచేయలేదు. కేవలం ఒక్క ప్రేయాంతో ఉన్న మతకలహాలు జరిగిన తర్వాత లీగు మంత్రివర్గంలో ఇతరులెవ్వరూ చేరరు.

"మతకలహాల్లో దారుణంగా ప్రవర్తించిన నేరస్థులను శిక్షించడానికిబదులు వారికి గజన్‌ఫరాలీ మిత్రులు తోడ్పడుతున్నారు. మంచి మాటలు చెప్పినంత మాత్రంతో మైత్రి భావం ఏర్పడదు.

"కొయలిషన్ మంత్రివర్గాన్ని పడగొట్టిన ... రాజ్యాంగ సూత్రాలను గూర్చి లీగులు ... లాడమేమిటి? 93 సెక్షన్ నడవడం ... విచారకరమే. లీగు నాయకులు ...లో ఓర్పును కలిగేట్టు చూడాలి."

ఎన్నికలిప్పుడు సాధ్యంకావు

...మత కలహాలలో చేరస్తున్నందున ఇంకా ...గ్రా యిబ్బందులున్నారు. కొత్త ఎన్నికలు ... జరిపితే శాంతంగా సాగవని సాచార్ ...న్నారు. మరింత అల్లరులకు కారణం ...తుండున్నారు. ఎన్నికల్లో గెలిచినా ... పోయిన కొయలిషన్ ప్రభుత్వ ...న్ని స్థానాలు (88) రావని ఆయన ...న్నారు.

ఇండోనీషియన్ ప్రధాని భారతదేశ ఆగమనం

బటేవియా, మార్చి 30

...ఆసియాదేశాల మహాసభలో పాల్గొనేందుకై ఇండోనీషియా ప్రధాని సర్జాన్ ...నేడు బటేవియానుండి విమానంలో ...బయలుదేరారు.

మతకల్లోలాల వ్యాప్తి

కార్మిక, ప్రజాఐక్యతను భగ్నంచేసే కుట్రలు

మృణాలకాంతిబోసు ఖండన

(మా విలేఖరి)

కలకత్తా, మార్చి 30

బెంగాల్‌రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమృణాలకాంతిబోస్, సమ్మెను నిర్మూలించడానికై అధికారులే కలహాలను సృష్టించారని ఖండిస్తూ బహిరంగ ప్రకటన చేశారు. హేమంతవసు, సత్యేన్‌గుప్త మొదలగు ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు మీటింగులలో సమ్మెల నడచేటందుకై పెట్టుబడిదార్లు కొట్లాటలు సృష్టించారని ఖండించారు.

చివరకు కొట్లాటలు సృష్టించడంలోగల అసలు వుద్దేశ్యం నెరవేరడంలేదు. హిందూ ముస్లిం కార్మికులలో ఐక్యత దృఢపడుతూంది.

ఈనెల 26 న కలకత్తాలో ప్రారంభమైన దురంతాలు నేటికీ చల్లారలేదు. 9 ఠాణాలలో కర్ఫ్యూ పెట్టారు. మిలిటరీని తెచ్చారు తుపాకులు కాల్చారు. అరెస్టుచేశారు. కాని ప్రజలింకా కత్తిపోట్లకు గురిఅవుతూనే వున్నారు. ఇదంతా చిత్రంగా వుంటుంది.

ఎవరీ దౌర్జన్యాలు చేస్తూన్నది?

పట్టణంలో ఎక్కడా దొమ్మీలుగాని, దోపిడీలుగాని, కొట్లాటలుగాని జరగలేదు. జరుగుతూన్నదల్లా కత్తిపోట్లు, కర్రదెబ్బలు. దీనిని చేసేది గూండాలు. సామాన్యంగా ఏ పట్టణంలోనైనా గూండాలు పోలీసులకు తెలియకుండా వుండరు. వారిని అరెస్టుచేస్తేగొడవలు వెంటనే తగ్గివుండేవి. కాని పోలీసులు ఆ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోలేదు. పైగా వారే కల్లోలాలను ఇతర ప్రదేశాలకు వ్యాపించడానికి తోడ్పడుతున్నారు, గాయపడినవారిని ప్రజలకు ప్రదర్శిస్తున్నారు. కొట్లాటలు అని చెప్పడానికి తగు అవకాశం లేని ఘటనలను కూడా పెద్దగా ప్రజలకు వర్ణించి చెప్తున్నారు. శాంతి ప్రచారకులను లాఠీచార్జిచేసి, బొక్కలువిరగ్గొట్టి పంపేస్తున్నారు. అమాయకులను జైళ్ళలోపెట్టి, దుర్మార్గులకు ప్రోత్సాహం ఇస్తూన్నారు. ఈ విధమైన నేరారోపణలు నగరం నలుమూలలనుంచీ, ఈ నాలుగు రోజులనుంచీ వస్తూనేవున్నాయి.

పోలీసులు ఇంత కష్టపడుతూన్నా కలకత్తాలోని హిందూ - ముస్లిం ప్రజాసామాన్యం ఈ మోసానికి లొంగలేదు. కలహాలను ఒగలేదు. అనేకచోట్ల కొట్లాటలకు వ్యతిరేకంగా సభ... ప్రజా ... జరుగుతూన్నట్లు ... అనేకచోట్ల ప్రజలు దౌర్జన్యాలు చేస్తున్న గూండాలను పట్టుకొని తరిమారు. కార్మికోద్యమాన్ని అణచేందుకై అధికార్లే దీన్ని సృష్టించారని పట్టణ ప్రజలందరూ తెలుసుకొన్నారు. నేడు కలకత్తాలో 65 వేలమంది సమ్మెలలో పాల్గొంటున్నారు. ఈ హిందూ - ముస్లిం కార్మికలోకం మతావేశాలకు లోనుకాలేదని చెప్పడానికి కిద్దర్‌పూర్—ఇదివరలో మత కలహాలలో ప్రముఖపాత్ర వహించినస్థానం— ప్రశాంతంగా వుండడమే నిదర్శనం. పైగా ట్రామికులు శాంతిరక్షణకు చేస్తూన్న కృషిని పలువురు హర్షిస్తున్నారు కూడా.

*

కలకత్తా, మార్చి 31

నిన్నటిరాత్రి, నేటి మధ్యాహ్నం లోపున అయిదారుచోట్ల అగ్నిప్రమాదాలు కలిగించబడినాయని, కలహకారులమీద పోలీసులు 64 తూటాలు కాల్చారని అధికార్లు ప్రకటించారు.

నిన్నమధ్యాహ్నం నుండి కలకత్తా నగరంలో బస్సులు కూడ నిలచిపోయినాయి. ట్రాములు 2 నెలల క్రితంనుండి సమ్మె మూలంగా పనిచేయుటంలేదు

నేటి సాయంకాలం హిందూ - ముస్లిం విద్యార్థులు సమిష్టిగా దళాలుగా ఏర్పడి కల్లోలాలు జరుగుతూన్న ప్రాంతాలలో శాంతి ప్రచారం చేశారు.

హౌరాలో 14 మార్లు కాల్పులు

హౌరాలో గూండాల దౌర్జన్యంలు ఫలితంగా 6 గురు మరణించారు. 60 మంది గాయపడ్డారు. పోలీసులు 14 మార్లుకాల్చారు.

మిలిటరీ రప్పించబడింది. రాత్రివేళ కర్ఫ్యూ ప్రకటించారు. పోలీసు కాల్పులలో ఒక మాత్రం చనిపోయారు.

నాయకుల పర్యటన

ప్రధాని సురావర్డీ, కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ నాయకుడు కిరణశంకరరాయ్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు సురేన్‌ఘోష్ మొదలగువారు కల్లోల ప్రాంతాలలో సంచారం చేశారు.

కాన్పూరులో పోలీసు కాల్పులు

పంజాబ్ దిన సందర్భంలో కల్లోలాలు

కాన్పూరు, మార్చి 30

'పంజాబ్ దినం' సందర్భంలో అతికిన పోస్టర్లమీద పాకిస్తాన్ వ్యతిరేక వాక్యాలకు ముస్లింలీగ్‌వారు అసమ్మతి తెలిపారు. ఒకటి రెండుచోట్ల ప్రజలు ఘర్షణ పడ్డారని, పోలీసులు నివారించబోతే ఎదురుతిరిగి రాళ్ళతో ఎదుర్కొన్నారని, పోలీసులు కాల్చవలసి వచ్చిందని అసోసియేటెడ్ ప్రెస్ తెలుపుతూంది. కాన్పూరులో కర్ఫ్యూ ప్రకటించారు.

ఒక్క మచిలీ బజారులోనే ప్రజలు-పోలీసులు మూడుమార్లు తలపడ్డారు. పోలీసులు మూడుమార్లు కాల్చారు. ఫలితంగా ఇద్దరు మరణించారు.

అన్వర్‌గంజ్‌లో కూడా పోలీసులు కాల్చారు. మిలిటరీని సాయం పిలిపించారు.

రాంచీలో మతకల్లోలాలు రేగాయి

5 గురి మరణం, 10 మందికి గాయాలు

పాట్నా, మార్చి 30

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో బీహార్‌లోని రాంచీనగరంలో (బీహార్ వేసవి కాలపు రాజధాని) హఠాత్తుగా కలహాలు చెలరేగినాయి. ఫలితంగా 5 గురు మరణించారు. 10 మంది గాయపడ్డారు.

బొంబాయి వీధులలో బ్రిటిష్ మిలిటరీ

కల్లోలాలచేరిన ... పరిస్థితి ...

బొంబాయి, మార్చి 31

కల్లోలాలు జరిగిన ప్రాంతాలలో నేడు బ్రిటిష్‌సేనలు కాపలా కాస్తున్నాయి. నేటిఉదయం రెండుచోట్ల ఇద్దరు కత్తిపోట్లకు గురిఅయ్యారు.

40 మంది మరణం

137 గురికి గాయాలు

బొంబాయి, మార్చి 30

నేడు ... గూండాలు పొడవడంతో బొంబాయినగరంలో కలహాలు చెలరేగాయి. 21 చోట్ల పోలీసులు కాల్చారు. రాత్రి కర్ఫ్యూ ప్రకటించారు.

కాల్పులలోను, కొట్లాటలలోను మొత్తం 40 మంది చనిపోయారని, 137 గురు గాయపడ్డారని తెలుస్తూంది.

ఫాసిస్టు గ్రీసుకు బ్రిటన్ ఆయుధాల దానం

ఏథెన్సు, మార్చి 28

గ్రీసులోని బ్రిటిష్ సైన్యం వద్ద మిగిలి వున్న సైనిక, వైమానిక యుద్ధ సామాగ్రిని గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వానికి వుచితంగా ఇచ్చేయడానికి ఆంగ్లేయ ఒక ఒడంబడిక కుదిరింది. ఈ సామాగ్రి మొత్తం విలువ పది, పదిహేను లక్షల పౌనుల విలువగలది.

Edited, Printed & ... ...ed by Karragadda ... ...opala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE